18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 1 ఫిబ్రవరి 2025 | పేజీలు 11

## కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి ఏర్పాట్లు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగే రథసప్తమి వేడుకలకు శుక్రవారం నుంచి ఏర్పాట్లు చేస్తున్నారు. రథసప్తమి నాడు స్వామి, అమ్మవార్లు విహరించే సప్త (ఏడు) వాహనాలను వేద పండితుల పర్యవేక్షణలో శుద్ధి చేశారు. గర్భాలయంతో పాటు పరివార దేవతా మూర్తుల ఆలయాలు, వాహన మండపాల్లో శుద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అలాగే యాగశాల, కల్యాణ మండపంలో వైదిక క్రతువులు నిర్వహించే అవకాశం ఉన్నందున అక్కడ కూడా శాస్త్రోక్తంగా శుద్ధిపనులు పూర్తి చేశారు. రథసప్తమి పర్వ



దినాన స్వామి వారు ఉదయం నుంచి రాత్రి వరకు ఏడు వాహనాలపై భక్తులను కటాక్షిస్తారు. ఆ మేరకు హారతులు అందించే ప్రదేశాల్లో భక్తుల తోపులాట లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఒక్క రోజు బ్రహ్మోత్సవంగా పిలవబడే రథసప్తమి వేడు కల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రథసప్తమి పర్వదినాన ఆలయంలో కూడా భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా దర్శన ఏర్పాట్లు చేపట్టారు.

## పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచేందుకే క్లస్టర్ విధానం

### కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాఠశాలలో పర్యవేక్షణ పెంచేందుకు క్లస్టర్ విధానాన్ని ప్రవేశ పెడుతున్నామని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పాఠశాలలపై పర్యవేక్షణ విధానంపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డీఈఓ కెవి.ఎన్ కుమార్‌తో కలిసి ఎంఈఓలు, క్లస్టర్ హెచ్‌ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే దిశగా నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. జిల్లాలో 130 క్లస్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి క్లస్టర్లో 5 నుంచి 10 వరకు పాఠశాలలు ఉంటాయని, ఒక్కో పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య సెంటర్ను బట్టి ఆ పాఠశాలను మోడల్ పాఠశాలలుగా ఏర్పాటు చేయడం ఉంటుందని తెలిపారు.

ఈ మోడల్ స్కూల్లో ఐదు మంది ఉపాధ్యాయులు ఉంటారని, 60 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 60 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న పాఠశాలను బేసిక్ ఫౌండేషన్ పాఠశాలలుగా ఉంటాయన్నారు. గ్రామాల్లో బ్రిడ్జిలు, చెరువులు దాటడం, ఎక్కువ దూరం 5 కి.మీ ప్రయాణం చేసే పాఠశాలకు వెళ్ళే పిల్లలకు రవాణా చార్జీలు చెల్లించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ బాలాజీ డిప్యూటీ ఈఓలు, ఎంఈఓలు, క్లస్టర్ హెచ్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దిరెడ్డిపై సమగ్ర విచారణ చేయిస్తాం.. కఠినంగా శిక్షిస్తాం

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం పి.ఆర్.గెస్ట్ హౌస్‌లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గం మంగళంపేట రెవెన్యూ గ్రామపరిధిలో చాలా దట్టమైన అటవీ ప్రాంతముందని, ఆ అడవి మధ్యలో సువిశాలమైన రోడ్డు నిర్మించి, ఆ దారిలో పొడుగునా వెళితే వందలాది మామిడి చెట్లు, పశువుల కోసం నిర్మించిన భారీ షెడ్లతో పదుల కొద్దీ ఎకరాల్లో విస్తరించిన వ్యవసాయ క్షేత్రం విస్తరించారన్నారు. ఈ క్షేత్రంలో మరో పక్కగా ఉట్టిపడేటట్టుగా అత్యంత విలాసవంతమైన భవంతి నిర్మించి మధ్యయుగాలనాటి ఫ్యూడల్ ప్రభువుల లక్షణాలు పుణికపుచ్చుకున్నారు. ప్రభుత్వం ప్రాజెక్టులకు ఒక్క చదరపు గజం అటవీ భూమి తీసుకోవాలన్నా సవాలక్ష అడ్డంకులు, వెరసి ఎన్నో ఆంక్షలు దాటి అనుమతులు పొందాలి. అంతేకాక కేంద్ర పర్యావరణ, అటవీశాఖ నుంచి కూడా అనుమతి పొందాలంటే సామాన్యమైన విషయం కాదు. కానీ పెద్దిరెడ్డి ఎకరాల కొద్దీ అటవీ భూముల్ని దర్జాగా కబ్జా చేసేసి, దాన్నో వ్యవసాయ క్షేత్రంగా మార్చేసి, విలాసవంతమైన భవనం నిర్మించుకున్నాడన్నారు. అంతేకాదు అక్కడికి వెళ్ళడానికి అటవీభూమిలో ప్రభుత్వ సొమ్ముతో రహదారి కూడా నిర్మించేశారని, ఆ ప్రాంతంలోకి పెద్దిరెడ్డికి తెలియకుండా ఏ ఒక్కరు అడుగు పెట్టడానికి వీలులేకుండా కట్టుదిట్టంగా ఇనుపకంచె వేశారన్నారు. పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గంలో పులిచెర్ల మండలం మంగళంపేట సమీపంలో అడవుల్లో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా నిర్మించుకున్న పెద్దిరెడ్డి అక్రమ అటవీ సామ్రాజ్యం అన్నారు. అసైన్మెంట్ అటవీ భూముల్ని ఆక్రమించుకుని విలాసవంతమైనభవనాలు కట్టుకుని అనుభవించడం వైయస్సార్ పార్టీ నాయకులకు చెల్లుతుందని

మిగతా 2లో

## 3న డిప్యూటీ మేయర్ ఎన్నికలు

పార్టీ ప్రతినిధులు విప్ జారీ ప్రతులను సంయుక్త కలెక్టర్, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారికి ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం 9 గం. నుండి 11 గంటల లోపు జేసీ ఛాంబర్‌లో అందజేయాలి

జేసీ, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పలు జిల్లాలలో డిప్యూటీ మేయర్‌ల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖాళీగా ఉన్న డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నిక ప్రత్యేక సమావేశం ఫిబ్రవరి 3వ తేదీన నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఎలెక్షన్ అథారిటీ, డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ జేసీ శుభం బన్సల్‌ని ఎన్నికల నిర్వహణ అధికారిగా నియమించారు. ఆయన శుక్రవారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు పలు ఏర్పాట్లపై సంబంధిత సిబ్బంది, అధికారులతో సమీక్షించారు. తగినంత బందోబస్తు ఏర్పాటు, హాల్‌లో సీటింగ్ ఏర్పాట్లు, మీడియా ఏర్పాట్లు నిబంధనల మేరకు ఉండాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తి వీడియో రికార్డింగ్ ఉండాలని సూచించారు. సంబంధిత పార్టీ ప్రతినిధులు



మిగతా 2లో

## గణనాథుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటాజ్యోతిర్మయి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఎఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, వాసులు, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశీర్వచనం తరువాత ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దిరెడ్డిపై సమగ్ర విచారణ చేయిస్తాం.. కఠినంగా శిక్షిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఇడుపులపాయలో వందల ఎకరాలు ఎసైన్డ్ భూముల్ని ఆక్రమించుకుని భవంతులు కట్టుకున్నారు. వాటిపై వివాదం తలెత్తడంతో ఆ భూముల్ని తిరిగిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖల మంత్రిగా చక్రం తిప్పిన సజ్జల రామకృష్ణారెడ్డిపైనా అటవీ భూముల్ని ఆక్రమించుకుని భవంతి కట్టుకున్నట్టు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఇక పెద్దిరెడ్డి గురించి చెప్పేదేముంది? గుడినీ, గుడిలో లింగాన్నీ కలిపి మింగేయడంలో అందె వేసిన వైసీపీ నేతలకు ఆయన పెద్దన్న. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులు, అటవీ, విద్యుత్ వంటి కీలక శాఖలకు మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి ప్రకృతి వనరుల్ని చెరబట్టారని తెలిపారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించి, రూ.వేల కోట్లు వెనకేసుకున్నారని తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయన చేసిన అరాచకాలు ఒకెత్తైతే చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి, ఆయన సోదరుడు ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు, తంబళ్లపల్లెతో పాటు చుట్టు పక్కల మరికొన్ని నియోజకవర్గాల్లో పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అరాచకాలు మరో ఎత్తు. ఆ ప్రాంతాన్ని తన సామ్రాజ్యంగా మార్చేసుకుని. ఒక నియంతలా చెలరేగిపోయార్న ఆరోపణలున్నాయన్నారు. జగన్ జమానాలో రాష్ట్రంలో రోడ్లన్నీ భారీ గుంతలతో, అస్తవ్యస్తంగా ఉండి, ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే చూస్తురీ ఉన్నాడే తప్ప కనీస మరమ్మతులు కూడా చేయలేదు. పెద్దిరెడ్డి మాత్రం అటవీశాఖ మంత్రిగా ఉండీ. అడవి మధ్యలోని తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లేందుకు రొంపిచెర్ల మార్కెట్ కమిటీ నిధులతో నిబంధనలకు విరుద్ధంగా తారు రోడ్డు వేసేసుకున్న ఘనుడు పెద్దిరెడ్డి అన్నారు.

**అదేమైనా మీ సొంత జాగీరా...** పెద్దిరెడ్డి నిర్మించుకున్న సువిశాల వ్యవసాయ క్షేత్రం ఎన్ని ఎకరాల్లో ఉందన్న కచ్చితమైన లెక్కలు అటవీ, రెవెన్యూ శాఖల దగ్గర లేవని, ఎందుకంటే వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్లూ అక్కడ ఎన్ని అరాచకాలు జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూసేందుకు కూడా సాహసించలేదంటే ఆయన ఎటువంటి వాడే తెలుస్తుందని ఎమ్మెల్యే బొజ్జల తెలిపారు. ఆ లెక్కలు తేలాలంటే రెవెన్యూ, అటవీశాఖలు సంయుక్త సర్వే చేయించాలని చెప్పారు. 295, 296 సర్వే నంబర్లను ఎప్పుడు సబ్‌డివిజన్ చేశారు? అక్కడ ఉన్న భూమి కంటే అదనంగా పెద్దిరెడ్డి కుటుంబం పేరు మీద ఎప్పుడు ఎక్కించారు? ఎవరు సహకరించారు? అన్న విషయాలు నిగ్గుతేలాల్సి ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా అదేదో సొంత జాగీరు అన్నట్లు చుట్టూ 15-20 అడుగులు ఎత్తున కంచె వేసేశారని, రక్షిత అటవీ ప్రాంతంలో వన్యప్రాణులు తిరిగేచోట ఇనుపకంచె వేసి వాటి స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు. దీంతో అవి అటవీ ప్రాంతాన్ని అనుకుని ఉన్న రైతులు పొలాల్లోకి వెళ్లి పంటలు నాశనం చేస్తున్నాయి. పుంగనూరు నియోజకవర్గంలో ఏనుగుల తాకిడి అధికంగా ఉంది. పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రమున్న ప్రాంతంలోనూ తరచూ ఏనుగులు సంచరిస్తుంటాయని, అంతేకాదు.. అడపాదడపా పులులూ తిరుగుతుంటాయన్నారు. గతంలో ఆయన పొలంలో పనిచేస్తున్న వ్యక్తిపై చిరుత దాడి చేసిందనే ప్రచారం కూడా జరిగిందని చెప్పారు. వైయస్సార్ పార్టీ అధినేత జగన్‌కు విలాస వంతమైన భవనాలు ఉన్నప్పుడు. నం.2గా వెలుగుతున్న తానేం తక్కువ తిన్నాననుకున్నారో ఏమో వ్యవసాయ క్షేత్రంలో పెద్దిరెడ్డి విలాసవంతమైన భవంతిని కట్టేశారని ఎమ్మెల్యే బొజ్జల తెలిపారు. పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే మార్గం ఒకప్పుడు సన్నని కాలిబాటగా ఉండేది. అప్పుడప్పుడు ఎడ్లబళ్లు మాత్రం వెళ్లేవని, అయితే పెద్దిరెడ్డి మంత్రిగా ఉండగా మార్కెట్ యార్డు నిధులతో తారు రోడ్డు నిర్మించారని చెప్పారు. గ్రామం నుంచి పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రం వరకు సుమారు 6.5 కి.మీ. దూరం ఉంటుంది. అందులో 5 కిలోమీటర్లు దూరం వరకు అటూ ఇటూ పొలాలున్నాయి. మిగతా ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డు. కేవలం పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లేందుకే వేశారన్నారు.

ఆ **సర్వే నంబర్లలోని భూమి అదేనా?...** మంగళంపేటను ఆనుకుని ముంగిలిపట్టు రక్షిత అటవీ ప్రాంతంలో పెద్దిరెడ్డి వ్యవసాయ క్షేత్రం 295, 296 నంబరు సర్వే నంబర్లలోనే ఉందా? లేకపోతే ఆ సర్వే నంబర్లలో భూమి ఒక చోట ఉంటే, పెద్దిరెడ్డి కుటుంబం మరోచోట అటవీ భూమి అక్రమించి వ్యవసాయ క్షేత్రం నిర్మించిందా? అన్న అనుమానాలూ ఉన్నాయని ఎమ్మెల్యే బొజ్జల అన్నారు. 1952 నాటి సర్వే ప్రకారం రూపొందించిన గ్రామ పటం, శాటిలైట్ మ్యాప్స్ ప్రకారం చూస్తే ఆ రెండు సర్వే నంబర్లలో భూమి ఊరికి దగ్గరగా కనిపిస్తుండగా, పెద్దిరెడ్డి వ్యవసాయక్షేత్రం మాత్రం అక్కడికి చాలా దూరంగా ఉందన్నారు. దీనిలో లోగుట్టు బయటపడాలంటే లోతైన దర్యాప్తు జరగాలని కోరారు. ఆ రెండు సర్వే నంబర్లలోని పట్టా భూమి మొత్తం పెద్దిరెడ్డి కుటుంబం స్వాధీనంలో ఉంది. వాటిలో పెద్దిరెడ్డి కుటుంబానికి ఎంత భూమి ఉంటుందని అడిగితే.. ఎవరిని అడిగినా 17.69o 6= 23.69 ఎకరాలనే కదా చెబుతారు. అవే సర్వే నంబర్లలో (తర్వాత సబ్‌డివిజన్ చేశారు) పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మీరెడ్డి, పెద్దిరెడ్డి ఇందిరమ్మల పేరు మీద 2000, 2001 సంవత్సరాల్లో 45.8 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. దేశిరెడ్డి సర్వేశ్వర్‌రెడ్డి, చెంగారెడ్డి, శ్రీరాములురెడ్డి, మంగమ్మల నుంచి వారు ఆ భూమి కొన్నట్లు రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఉంది. అంటే 23.69 ఎకరాల భూమి.. 45.8 ఎకరాలకు పెరిగిందని, ఈ గ్రోత్ అంతటితో ఆగలేదు. రెవెన్యూ రికార్డుల్లో (అడంగల్)లో 295/1ఎ, 295/1బి, 295/1సి, 295/1డి, 296/1, 296/1బి సర్వే నంబర్లలో పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల పేరు మీద 75.75 ఎకరాల భూమి ఉన్నట్టు నమోదైంది. ఇక్కడ 45.8 ఎకరాలు కాస్తా 75.75 ఎకరాలకు పెరిగిందన్నమాట! 295/1 సర్వే నంబర్‌లో ఉన్న మరో 1.8 ఎకరాల్ని అడంగల్‌లో 'డమ్మీ'గా చూపించారన్నారు.

**ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా పెద్దిరెడ్డి...** మంగళంపేట రెవెన్యూ పరిధిలో పెద్దిరెడ్డి కుటుంబం భూములున్న ప్రాంతానికి పక్కనగానీ, అక్కడికి సమీపంలో గానీ ఇంకెవరికీ పట్టా భూముల్లేవు. పెద్దిరెడ్డి కుటుంబానికి మాత్రమే అడవి మధ్యలో పట్టాభూములు ఎలా వచ్చాయని బొజ్జల ప్రశ్నించారు. 295, 296 సర్వే నంబర్లలో ఎఫ్ఎంబీ, ఫెయిర్ అడంగల్ ప్రకారం 23.69 ఎకరాలుంటే, 75.75 ఎకరాలున్నట్టు ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేశారు? అదనంగా 52.06 ఎకరాలు భూమి ఎక్కడి నుంచి వచ్చింది? అటవీ భూమిని ఆక్రమించుకుని పట్టాభూమిలో కలిపేసుకున్నారా? రెవెన్యూ అధికారుల్ని మేనేజ్ చేసి ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారా? 295/ 1ఎలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేరిట 2009 జులై 1. 10ఎకరాలు ఆన్‌లైన్‌లో ఎంటర్ చేశారని, 2017 అక్టోబరు 24న దానిలో మార్పులు చేసి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు మీదకు మార్చారని, 10 ఎకరాలు కాస్తా ఈసారి 15 ఎకరాలు అయిపోయింది? ఇదెలా సాధ్యమైంది? 295/1సి సర్వే నంబరులో ఎన్.షంషుద్దీన్ పేరిట ఉన్న 15 ఎకరాల్ని 2010 జులై 1న పి.లక్ష్మణరెడ్డి పేరు మీద రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేశారని, ఆ భూమి 2015 మే 26న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు మీదకు మారిందన్నారు. 2017 అక్టోబరు 24న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేరు మీదకు మారింది. ఈసారి 15 ఎకరాలు కాస్తా 21 ఎకరాలకు పెరిగింది? ఇదెక్కడి చోద్యం అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి కుటుంబం ఆన్‌లైన్‌లో అదనంగా ఎక్కించుకున్న భూములతో పాటు, మరో 30ఎకరాలు వరకు ఆక్రమించుకుందని, ఆ కుటుంబానికి అక్కడ 100 ఎకరాలు వరకు భూములున్నాయని నిఘా విభాగం చెబుతోందని తెలిపారు.

# 3న డిప్యూటీ మేయర్ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

విప్ జారీ ప్రతులను సంయుక్త కలెక్టర్ గారికి ఫిబ్రవరి రెండవ తేదీ ఆదివారం ఉదయం 9 గం. నుండి 11 గంటల లోపు అందజేయాల్సి ఉంటుందని, కలెక్టరేట్ నందు జేసీ చాంబర్‌లో వారు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఫిబ్రవరి మూడో తేదీ ప్రత్యేక సమావేశం 11 గంటలకు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత కౌన్సిలర్లు మరియు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 11 గం.ల కంటే ముందుగా సెనేట్ హాల్ నందు హాజరు కావాలని, సెల్ ఫోన్లు అనుమతి లేదని, ఐడి కార్డు తీసుకుని రావలసి ఉంటుందని ఎన్నికల నిర్వహణ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి మనోహర చారి, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అమరయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ, తాసిల్దార్ అర్బన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు వితరణ



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ శ్రీలక్ష్మి, పీఎం రావు, దంపతుల ఆర్థిక సహ కారంతో కుట్టుమిషన్లు, హాకీ కిట్లు, హాకీ క్రీడాకారులకు ప్రతినెల అందించే పౌష్టికాహారం పంపిణీ చేశాచారు. క్లబ్ అధ్యక్షులు నాసిన నాగులు మాట్లాడుతూ రోటరీ వెస్ట్‌క్లబ్ ద్వారా గూడూరు పట్టణం పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, నేటి కార్యక్రమానికి నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ శ్రీలక్ష్మి, పీఎం రావు, దంపతుల ఆర్థిక సహకారంతో నిర్వహిచామన్నారు. వారి చేతుల మీదుగా కుట్టు మిషన్లు, హాకీ కిట్, క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గిరిబాబు, టీడీపీ మునిగిరేష్, సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, సనత్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, సుబ్రహ్మణ్యం, పాదర్తి ప్రసాద్, బొమ్మిడి శ్రీనివాసులు, స్వర్ణ రాజశేఖర్, దిలీప్, లైన్స్‌క్లబ్ సభ్యులు ఆర్.వి.రావు, సుబ్రహ్మణ్యం, గురునాథం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేద్దాం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేయాలని ఫిబ్రవరి 7వ తేదీన తెలంగాణలో నిర్వహిస్తున్న మహాసభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఎన్జీవో భవనంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద డప్పులతో ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న వేలగొంతులు, లక్ష డప్పులు మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఉదయ్కృష్ణ,పెంచలయ్య, అంబేద్కర్, వెంకటేశ్వర్లు, మస్తానయ్య, మల్లికార్జున, సురేష్, రాజ్ కుమార్, కోటమండల అధ్యక్షుడు వెంకటేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కి ఘనంగా నివాళులు

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ప్రధాన పోస్ట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటై ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అరవ పార్వతయ్య, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులుగా ఎంపికైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గూడూరు, కోట,వాకాడు, సూళ్లూరుపేట, నెల్లూరుకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు ఆయన్ను శాలవాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం డివిఎంసి మాజీ సభ్యులు దాసరి వెంకటేశ్వర్లు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు మేజూరు మాధవ్. కేక్ ను కట్ చేసి ఆయనకు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పార్వతయ్య మాట్లాడుతూ.ఎస్సీ, ఎస్టీ,అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదని,అవినీతిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయడం జరుగుతుందని, జిల్లాలో ఏ



సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు మదన్ మిశ్రా, పసల చిరంజీవి, గోను జయరామయ్య, దాసరి కృష్ణ, వెంబేటి చంద్రయ్య, లీగల్ అడ్వైజర్ అశోక్ కాంప్లె. కార్యదర్శి పాల మల్లికార్జునరావు. హేమంత్ పనబాక. శివ ప్రసాద్. చిట్టిబాబు, నాసిన భాస్కర్ గౌడ్, ఎల్బీ సుబ్బయ్య, మస్తాన్ భాష, రావూరు సురేంద్ర, బాబయ్య,నాగరాజు, చెంచు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడమే ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. శుక్రవారం ఉదయం కొత్త వీధిలో కొలువైన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి తన సతీమణి సత్యవతితో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సారె సమర్పించారు.

అనంతరం జరిగిన పూజల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్య వైశ్యులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని అన్నారు. ఇందులో భాగంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించిందని ఆయన తెలిపారు. ఆర్యవైశ్యుల్లోని చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఆర్యవైశ్యులు తమ వ్యాపారాన్ని స్వేచ్ఛగా నిర్వహించుకునేందుకు తన వంతు సహకరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు పామిడి సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండికుర్తి నరసింహులు, శిరీష, మంజునాథ్, హేమచంద్ర కుమార్, వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా అనే కార్యక్రమం గురువారం నిర్వాహించారు. ఈ కార్యక్రమంలో 300మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్. బాలకృష్ణ గూడూరు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు డ్రగ్స్ రకాలు, వాటివల్ల మనిషిలో కలిగే వైపరీత్యాలు, అనారోగ్యములు జీవిత సమస్యలు గురించి వివరిస్తు ప్రజలు ఈ డ్రగ్స్‌కి ఎలా బానిసలైపోతున్నారో తెలియజేస్తూ విద్యార్థులు నైతిక విలువలు పెంచుకొని డ్రగ్స్‌కి బానిసలు కాకుండా బాగా చదువుకొని మంచి మార్గంలో నడుచుకోవాలని ఈ డ్రగ్స్‌కి సంబంధంచిన చట్టాలు, శిక్షలు గురించి కూడా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.రవిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.జెవి.భాస్కర్ ఇసిఇ విభాగాదిపతి డా.వై.నీరజ ఈ డ్రగ్స్ గురించి విద్యార్థులకు మరికొన్ని విషయాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, ఎట కొండారెడ్డి, ఎఓఎం, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## దూరవిద్య పరీక్షలు త్వరితగతిన నిర్వహించాలి

### విద్యార్థి సంఘాల డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో ఉన్న దూరవిద్య పరీక్షలు త్వరిగతిన నిర్వహించాలని విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్ క్యాంపస్ అధ్యక్షుడు రంజిత్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట నాయకులు చిన్న, ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆర్కేనాయుడు, బీసీ జేఏసీ నాయకుడు ఉత్తరాది వినయ్ ఏపీఎస్ జేఏసీ నాయకుడు ఉపేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం యూనివర్సిటీ ఇంచార్జ్ ఈసీ అప్పారావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీ నుండి జరగాల్సిన ఇప్పటికే వాయిదా వేయడంతో విద్యార్థులు చాలా అవస్థలకు గురవుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలు త్వరగా నిర్వహించా లని వారు ఇన్చార్జి వైస్ ఛాన్సర్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడుకి వినతి పత్రాన్ని సమర్పించారు. దూరవిద్య పరీక్షల నిర్వహణపై రేపటిలోగా స్పష్టమైన నిర్ణయం తెలియజేయ కపోతే దూరవిద్య విద్యార్థులతో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వంశీ, భీష్మ, గంగాధర్, రాజు, కార్తీక్, బజారప్ప పాల్గొన్నారు.



## మన గ్రోమోర్ సెంటర్లో ఆకస్మిక తనిఖీలు

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రోమోర్ సెంటర్‌ను పుంగనూరు వ్యవసాయ సంచాలకులు శివకుమార్, ప్రవీణ్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, విక్రయించిన ప్రతి వాటికి బిల్లులు ఇవ్వాలన్నారు. దుకాణంలో ఉన్న స్టాకు నిల్వ. ధరల పట్టిక, రైతులకు అమ్ముతున్న రసీదులు, బిల్లులో ఇతర రికార్డుల పరిశీలించారు. పనికి అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలని అధిక ధరలు అమ్మితే చర్యలు తప్పన్నారు. ప్రతి రైతుకు నాణ్యమైన విక్రయించాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు తవణంపల్లి వ్యవసాయ అధికారి ప్రవీణ్, యాదగిరి వ్యవసాయ అధికారి చరిత పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులుకి ఘన సన్మానం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాలిచర్ల వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులిని ఘనంగా సన్మానించచారు. శుక్రవారం పదవీ విరమణ చేసిన బండ్ల సుధాకర్ను పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఇసి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మాన చేశారు. గ్రామ పెద్దలు, ఎస్ఇసి ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు కృషిని వక్తలు ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు బి.మధుకర్ మాట్లాడుతూ ఇక్కడ తనకు అందరిని నుంచి అందిన సహకారం అభివృద్ధి విద్యార్థుల ఉన్నతికి అవకాశం ఏర్పడడం మరువలేనివని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణమ్మ, ప్రజేంద్రరెడ్డి, మస్తానమ్మ, విజయలక్ష్మి ఎస్ఎంసి చైర్మన్ షకీలా, ఉపాధ్యాయులు మాధవయ్య, చంద్రశేఖర్, ముంజశ్రీ, సురేంద్ర గ్రామస్తులు, శ్రీనివాసులు, కామేశ్వరి, ఆదిలక్ష్మి, నాగభూషణ మస్తానయ్య పాల్గొన్నారు.



## భూముల విలువ పెరగనున్న నేపథ్యంలో రిజిస్ట్రేషన్‌లపై ఆసక్తి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 1 నుంచి భూముల విలువ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కోలాహలం నెలకొంది. శుక్రవారం ఉదయం నుంచి ఈ పరిస్థితి ఏర్పడింది. రేపటి నుంచి రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ప్రస్తుతం ఉన్న ధరకు 20శాతం అదనంగా చెల్లించాల్సి ఉండడంతో గూడూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు కొనుగోలుదారులు అధిక ఆసక్తి చూపారు. దీంతో ఇక్కడ కొనుగోలుదారులతో కార్యాలయ ఆవరణ పూల హాలుగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాదాపు ఉండడంతో సర్వర్ కూడా మధ్య మధ్యలో నెమ్మదించింది. దీంతో రిజిస్ట్రేషన్లు మందకొడిగా జరిగినట్లు తెలుస్తోంది.



# వైభవంగా కన్యకా పరమేశ్వరి మహోత్సవం

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీకళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ మహోత్సవం వైభవంగా జరిగింది. పలమనేరు శ్రీ వాసవి వైభవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ఆత్మార్పణ మహోత్సవానికి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి హాజరయ్యారు. అమ్మవారికి ఆయన పట్టు వస్త్రాలను సమర్పించి ఆలయంలో చేపట్టిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు ఆర్వీ.బాలాజీ,సత్య ప్రకాష్, సీతా రామయ్య,రాజప్ప శెట్టి, నరేంద్ర, కార్తీ, శ్యాము, బాలాజీ, శ్రీకాంత్, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులతో పాటు పలమనేరు, గంగవరం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## బీసీల సంక్షేమం కోసం రూ.896కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుదే

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం రూ.896 కోట్లు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బీసీ సంక్షేమ సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జ్ షణ్ముగం తెలిపారు. శుక్రవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వం లో బీసీ వర్గాలను అన్ని రంగాలలో అనగదొక్కి అభివృద్ధికి దూరంగా ఉంచిన సందర్భంలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వెనుక ఉన్న వర్గాలకు ఆర్థికచేయుటతో పాటు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామని చెప్పిన చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం మొట్టమొదటిసారిగా బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.896కోట్లు నిధులు మంజూరు చేయడానికి స్వాగతిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 6,7 తేదీల్లో హలోబీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వడ్డెర సంఘం అధ్యక్షులు రవీంద్ర రాజు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెంకటేష్, బీసీ సంఘాల నాయకులు రమేష్, గణేష్, కృష్ణమాచారి పాల్గొన్నారు.





## పౌరహక్కులపై అవగాహన తప్పని సరి

**డక్కిలి, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని, సామాజికంగా వెనుకబడిన ప్రాంత ప్రజల్లో హక్కుల పై చైతన్యం కలిగించడానికే సివిల్స్ రైట్స్‌డే కార్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం వెంబులూరు గిరిజన కాలనీలో నిర్వహించిన సివిల్స్ రైట్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో సామాజికంగా వెనుకబడిన వర్గాల్లో చైతన్యం కల్పిచడానికి కూటమి ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కులవర్ణ వివక్షత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో ఎవరినైనా సులకనగా చూసినా, వివక్షకు గురిచేసినా అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారని తహసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. ఇంకా ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ప్యూటీ తహసీల్దార్ ప్రసన్న రాణి. ఆరి ప్రియాంక, సర్వేయర్ రాజగోపాల్, వీఆర్వో ఆమని, ఏఎస్వో వెంకటయ్య, సిబ్బంది పార్వతి పాల్గోన్నారు.





## నెల్లిపూడిలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామ పంచాయతీలోని గిరిజన కాలనీలో శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ పౌర హక్కు, స్వేచ్ఛపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దీప్తి, వాకాడు ఈవోపీఆర్డి ఉమా మహేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ కుమార్, వీఆర్వో అరుణ కుమారి, ఆర్డబ్ల్యూస్ ఏఈ సుమాంజలి, వివిధ శాఖల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణం దినోత్సవాన్ని రాష్ట్ర దినోత్సవంగా గుర్తించాలి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయాన్ని సంతోషిస్తూ గూడూరు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చిత్రపటాలకు ఆర్యవైశ్యులు పాలాభిషేకం నిర్వహించారు. వైశ్యులు సుధాకర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని అధికారికంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు కృతజ్ఞతలుగా పలాభిషేకం నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్యులందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోట రామారావు, సురేష్ పాదార్తి ప్రసాద్, బొంతల వెంకటేశ్వర్లు, సుబ్బారావు, శ్రీధర్, వాసవి మహిళా సమాజం సభ్యులు పాల్గొన్నారు. అర్చకులు సాంప్రదాయబద్ధంగా వాసవి హెూమం పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించి అన్నప్రసాదాల స్వీకరించారు.



# నేడు ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ

**- ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా పకడ్బందీగా జరగాలి**
**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఫిబ్రవరి ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉ. 6 గంటల నుంచి పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఫిబ్రవరి 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కి సంబంధించి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా ఫిబ్రవరి ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే



పెన్షన్ మొత్తాన్ని ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లో 2,66,491 మంది ఫించన్ దారులకు రూ. 113.20 కోట్లు ఫిబ్రవరి మాసంలో ఫించన్లు పంపిణీ చేయాలని ఒకటో తారీకుని 100% పంపిణీ చేసేలా అందుకు అనుగుణంగా అధికారులు అందరూ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా శనివారం ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడా ఏ ఒక్కపొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ పారదర్శకంగా పకడ్బందీగా జరగాలనికలెక్టర్ స్పష్టం చేశారు. గత నెలలలో వివిధ కారణాలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెలలో మొత్తం ఫించన్ పంపిణీ చేయ బడునన్నారు. ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్‌లు పగడ్బందీ గా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలిన బాధ్యత అధికారులదే

**- ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను నెరవేర్చాల్సిన బాధ్యత అధికారులదే అని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో ఆయన శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన ఆరు నెలల పురోగతిపై ఆయన సమీక్షించారు. అధికారులు ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ ముఖ్య నేతలను సమన్వయం చేసుకొని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా తాగునీరు, రెవెన్యూ, ఉపాధి పనులు, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, పెండింగ్ పనులు తదితర అంశాలపై ఆయన అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్ర్యమంలో ఎంపీడీవో సురేష్, తహసిల్దార్ మాధవ రాజు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడు, ప్రతాపరెడ్డి, ప్రసాద్ నాయుడు, రామ్మోహన్, సతీష్, మురళి, గిరిధర్ గోపాల్, హరిబాబు, రహీం ఖాన్, చిట్టిబాబు,ఆనంద్, మొగిలీశ్వర, రాము, చంద్రశేఖర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.






# మహాశివరాత్రి బ్రహ్మోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటపల్లి లోని శ్రీ మంగళా దేవి సమేత పల్లికొండేశ్వర స్వామి ఆలయ శివరాత్రి బ్రహ్మోత్సవ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆలయ అధికారులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు మహా శివరాత్రి జాతరకు ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అనంతరం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సరఫరా, క్యూలైన్ల నిర్వహణ, విద్యుద్దీకరణ, తాత్కాలిక శౌచాలయాలు స్నానఘట్టాల ఏర్పాట్ల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు వచ్చే అధికారులకు అవసరమైన వసతి ఏర్పాట్లతోపాటు విధుల్లో ఉండే సిబ్బందికి అల్పాహార వసతులను ప్రత్యేకంగా తెలుసుకున్నారు. అదే విధంగా యాత్రికుల అత్యవసర సేవల కోసం ప్రత్యేక దృష్టి ఉంచి తగిన ఏర్పాట్లను సమకూర్చడంలో అలసత్వం వహించవద్దని అన్నారు. సమాచార సూచిక బోర్డులను విరివిగా ఏర్పాటు చేయాలని సూచించారు.

# ప్రతి ఇంటికీ ఒక మహిళ పారిశ్రామికవేత్త తయారు కావాలి

**: డైరెక్టర్ కె వి ఐ సి శామ్యూల్ గ్రిప్**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటికీ ఒక మహిళా పారిశ్రామిక వేత్త తయారు చేసి వారి ఉత్పత్తులను ప్రోత్సహించి వారికి ఆర్థిక చేయూత అందించడం ముఖ్య ఉద్దేశం అని డైరెక్టర్ కె వి ఐ సి శామ్యూల్ గ్రిప్ తెలియజేశారు. ప్రధానమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా రకాల రాయితీలతో కూడిన పథకాలను ఇవ్వడం జరిగిందనీ వాటిని సద్వినియోగం చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి మహిళ కంకణ బదులు కావాలని కోరారు. శుక్రవారం సూళ్లూరు పేట ఎమ్మెస్ మీటింగ్ హాలు నందు కె వి ఐ సి వారి సౌజన్యంతో మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ సమావేశము నందు వ్యాపార మేలుకవలెను, మహిళలు తయారు చేస్తున్న ఫుడ్ ప్రోడక్ట్,



జూట్ బ్యాగులు తయారీ, నిల్వ పచ్చళ్ళు, అప్పడాల తయారీ, ఎంబ్రాయిడరీ వంటి వివిధ రకాల మహిళలు తయారు చేస్తున్న వాటిలో మెలుకవులు నేర్చుకుని వాటికి ప్యాకింగ్ బ్రాండింగ్ ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి కె వి ఐ సి వి కోటిరెడ్డి మాట్లాడుతూ ఒక వ్యాపారవేత్తగా తయారయ్యేందుకు మొదటి దశ నుంచి చివరి దశ వరకు హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ అందజేస్తామని అందుకు సంబంధించిన వాటినీ అందుపుచ్చుకోవాలని తెలిపారు. ఎంటర్ప్రెన్యూ వర్ గ్రోత్ కాన్సెప్ట్ పై వివిధ అంశాలను క్షుణ్ణంగా వివరించారు. పారిశ్రామికవేత్తలుగా శిక్షణ పొందిన వారు ఉద్యమి ఆధార్, ఎఫ్ ఎస్ ఎస్ ఐ లైసెన్సులు ఉంది నా వారికి ప్రభుత్వం గుర్తింపు ఇస్తుం దన్నారు. ఎల్డిఎం విశ్వనాథ రెడ్డి గారు మాట్లాడుతూ పీఎంఈజీపి పిఎం ఎఫ్ఎంఈ రుణాలు పొందుటకు ఒక కుటుంబానికి ఒకరే అర్హులు అన్నారు. బ్యాంక్ అందించు ప్రోత్సాహక రుణాల ద్వారా యంత్ర సామాగ్రి అవసరమైనవి కొనుగోలు చేసుకుని ఆదాయాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. కెవిఐవి ఏడి వెంకట్ రామ్ మాట్లాడుతూ మహిళలు ఉత్పత్తి రంగంలో విరివిగా రాణించేందుకు అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. జిల్లా జీవనోపాదుల అధికారి టి. ధనుంజయ రెడ్డి మహిళా ఉత్పత్తులు నైపుణ్యంతో చేసి వాటి కి ఆన్లైన్ మార్కెట్ చేసుకునేందుకు అవకాశం కలదని అందులోని మెలుకవులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జీవనోపాదులు. టి ధనంజయ రెడ్డి, దూరవాసులు నాయుడు, ఏపిఎం లు ప్రసన్నకుమారి, మునిరాజా, రాజారెడ్డి అధికారులు, సీసీలు మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సినీ కథానాయకుడు విశ్వక్సేన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సినీ కథానాయకుడు విశ్వక్సేన్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వెలుపల విశ్వక్సేన్ మీడియాతో మాట్లాడుతూ. ప్రతి సినిమా విధులకు ముందు శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. లైలా సినిమా విడుదల సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నట్లు చెప్పారు. సితార మూవీస్‌తో ఫాంకి అనే సినిమా చేయబోతున్నట్లు తెలిపారు. ఆ సినిమా కెరీర్ లో బెస్ట్ ఫిల్మ్‌గా లైలా ఉంటుందని. లేడీ గెటప్ అందరికి నచ్చుతుందన్నారు.



# టీటీడీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు కోటి విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** చెన్నైకి చెందిన సంసార్ క్యాపిటల్ కంపెనీ ఎండీ సీఈఓ వెంకటేష్ కన్నపన్ టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు కోటి రూపాయలు టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్ కు శుక్రవారం విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు డొనేషన్ డిడిని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి దాత అందజేశారు.



**తిరుపతి తొక్కిసలాటలో గాయపడ్డ బాధితురాలికి పరిహారం పంపిణీ**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జనవరి 8న జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన భక్తుడికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, కొంత మంది బోర్డు సభ్యులు పరిహారాన్ని శుక్రవారం అందించారు. కడప జిల్లా వీరపనాయనపల్లి మండలం, సర్వరాజుపేట కాలనీకి చెందిన బాధితురాలు శైలజకు రూ. 2 లక్షల డిడిని అందజేశారు. తిరుమల లోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో బాధితురాలికి చైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, శాంతారాం డిడిని అందజేశారు.





## తిరుమల మాడ వీధుల్లో టీటీడీ ఛైర్మన్ పరిశీలన

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 4న రథసప్తమి సందర్భంగా తిరుమల మాడ వీధుల్లో జరుగుతున్న ఏర్పాట్లను టిటిడి పాలకమండలి సభ్యులు, టిటిడి ఈవో శ్యామల రావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇంఛార్జి సివిఎస్వో మణికంఠ చందోలుతో కలిసి శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ పరిశీలించారు. తిరుమల మాడ వీధుల్లో భక్తుల సౌకర్యార్థం వేసిన చలువ పందిళ్లను, గ్యాలరీల్లోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణ, అత్యవసర గేట్లను, భక్తులు నడిచే సమయంలో వేడి లేకుండా వైట్ పెయింట్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. గ్యాలరీలలోని భక్తులకు ఎప్పటికప్పుడు పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ద్వారా సమాచారం చేరవేసేలా ప్రకటనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశించాక వారికి కావాల్సిన అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలను క్రమం తప్పకుండా అందించాలని కోరారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులు సౌకర్యవంతంగా శ్రీవారి వాహన సేవలను వీక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తొలుత వాహన మండపానికి చేరుకున్న టిటిడి ఛైర్మన్, పాలక మండలి సభ్యులు, టిటిడి ఈవో, అదనపు ఈవో, తిరుపతి జేఈవో, ఇంఛార్జి సివిఎస్వో, టిటిడి అధికారులు నాలుగు మాడ వీధుల్లో కలియ తిరిగారు.ఈ తనిఖీల్లో టీటీడీ బోర్డు సభ్యులు , టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మణికంఠ చందోలు, సీఈ సత్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గొడుగుచింతలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీమోహన్

### నాకు ఈ గ్రామం ఒక కుటుంబం.. గ్రామ అభివృద్ధి అంటే నా అభివృద్ధి



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** గోడుగుచింత గ్రామంలో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రారంభించారు. నిత్యం ప్రజల్లో ఉండే ఎమ్మెల్యే ప్రజా సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపుతున్నారు. పూతలపట్టు నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో స్వయంగా తిరుగుతూ ప్రజలతో మమేకం అవుతున్నారు. ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాను పుట్టి పెరిగిన స్వగ్రామం గొడుగుచింతలో ఆర్టీసీ బస్సు సర్వీసులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టారు. గతంలో రెండు సార్లు మాత్రమే ఈ సర్వీసులు నడుస్తూ ఉండేవి. గొడుగుచింత గ్రామం మారుమూల ప్రాంతం కావడంతో సరైనా రవాణా సౌఖర్యం లేకుండా ఎన్నో ఇబ్బందులు గ్రామస్తులు పడేవారు. అయితే ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్ళడంతో చిత్తూరు ఆర్టీసీ డిఎంతో మాట్లాడి గొడుగుచింత గ్రామానికి మరింత బస్సు సర్వీసులు పెంచాల్సిన



అవసరం ఉందని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళారు. ప్రస్తుతం నడుస్తున్న రెండు సర్వీసులతో పాటు మొత్తం ఏడు సర్వీసు గొడుగుచింతకు నడపాలని డిపో మేనేజరును ఆదేశించారు. ఈ క్రమంలో గొడుగుచింత గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి బస్సు సర్వీసులను ప్రారంభించిన అనంతరం గొడుగుచింత నుండి ఎమ్మెల్యే స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి గ్రామస్తులందరికి టిక్కెట్ తీసుకున్నారు. గొడుగుచింత గ్రామస్తులకు అండగా ఉంటానని, గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి వాటిని పూర్తి చేసి గొడుగుచింత గ్రామాన్ని అభివృద్ధిలో నియోజకవర్గంలో నే మొదటి స్థానంలో నిలుపుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు 2డిపో మేనేజర్ రూపశ్రీ, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, టిడిపి సీనియర్ బాబురావు, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల మాజీ అధ్యక్షులు చంద్రమౌళి, చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాము, గొడుగుచింత సర్పంచ్ మోహనమ్మ, స్థానిక నాయకులు నేతాజీ, ప్రతాప్, యుగేష్ రెడ్డి, త్యాగరాజుల రెడ్డి, గుణరెడ్డి, మునిరెడ్డి, అమరనాథ్, నాథముని, ఆర్టీసీ డిపో యూనియన్ నాయకులు జీవానంద్, చిరంజీవి, వినోద్, గొడుగుచింత గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

- **ప్రతి మహిళా పారిశ్రామిక వేత్తగా రాణించాలి**
- **మహిళలకు ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తాం**
- **గ్రూపు మహిళలకు రూ.20.37 కోట్ల చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమర్**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అటు బ్యాంకులు ఇటు ప్రభుత్వం అపారమైన అవకాశాలను కల్పిస్తోందని పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 127 గ్రూపులలోని మహిళా సమైక్య సభ్యులకు రూ. 20.37 కోట్ల చెక్కులను శుక్రవారం




పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు....మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగడానికి బీజము వేసింది తెలుగుదేశం పార్టీ నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది దేశం లోనే తెలుగుదేశం ప్రభుత్వం. మహిళలకు రాజకీయ హక్కు కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వం. 33 శాతంరిజర్వేషన్ ద్వారా స్థానిక సంస్థలందు అవకాశం కల్పించారు తెలుగుదేశం ప్రభుత్వం. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి మహిళల వెంటపరిగెడుతున్నాయి. మహిళలు వంటిఇంటిలో పడుతున్న బాధలు చూసి వారికి దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం. ఇప్పుడు దీపం–2 ద్వారా మూడు సిలిండర్లు సంవత్సరానికి ఉచితంగా ఇస్తుంది తెలుగుదేశం ప్రభుత్వం.మహిళలు ఆర్థికంగా ఎదగడానికి చిన్న చిన్న పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి. ఏపీ.ఐ.ఐ.సి ద్వారా భూమి కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తుంది తెలుగుదేశం ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం సీనియర్ టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, నాయకులు వెంకటరమణారెడ్డి, ప్రసాద్ నాయుడు, జనసేన నాయకులు దిలీప్,చంద్ర,ఎంపీడీవో సురేష్, ఏపిఎంలు హరినాథ్, హరికృష్ణ రెడ్డి, సీసీలు ఉమా,బాబు, చక్రపాణి మరియు లీడ్ బ్యాంకు మేనేజర్ హరీష్, మైక్రోసాట్ మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది : ఎంపీ దగ్గుమళ్ళ

- **ఏపీ కూటమి ఎంపీల ప్రశ్నలను పరిగణలోకి తీసుకుంటోంది**
- **విభజన చట్టం హామీల అమలు విషయంలో సానుకూలంగా స్పందిస్తోంది**
- **ఎన్డీఏ సర్కార్కు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సహకరిస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు, ఏపీ టిడిపి పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. విభజన చట్టం హామీల అమలు విషయంలో సానుకూలంగా స్పందిస్తోందని వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., శుక్రవారం పార్లమెంటు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎంపీల విన్నపాలను అఖిలపక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలు మన్నించారని వివరించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా తాము కోరిన సమయాన్ని కూడా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం వెనుకాడలేదని తెలియజేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఏపీ కూటమి ఎంపీలమైన తామంతా ఐక్యంగా పనిచేస్తామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా తామడిగిన ప్రశ్నలకు ప్రశ్నలను పరిగణలోకి తీసుకొని.., వాటికి సంబంధించి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఏ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తాను ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎంపి తెలియజేశారు.

## శ్రీకాకుళంకు కాణిపాకం వరసిద్ధిని ప్రచారరథం

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ధర్మప్రచార రథంకు శుక్రవారం ఉదయం ఆలయ ఈవో కె.పెంచాల కిషోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీకాకుళం జిల్లా అరసపల్లికి బయలుదేరింది. 2025 ఫిబ్రవరి 4వతేది మంగళవారం పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని ప్రముఖ దేవాలయాల్లో ధర్మ ప్రచార రథములు శోభా యాత్ర నిర్వహించిన





సందర్భంగా శుక్రవారం అసరపల్లి దేవాలయానికి ధర్మ ప్రచార రథం బయలు దేరింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరిం టెండెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## శ్రీకాళహస్తి శుక బ్రహ్మ ఆశ్రమంలో హోమాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీవ్యాసాశ్రమ వ్యవస్థాపకులు సద్గురు మలయాళ స్వామి 1950వ సంవత్సరం జనవరి 31వతేదీ శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామి గురువు శ్రీ శుకబ్రహ్మ ఆశ్రమంనకు విచ్చేశారు. ఆశ్రమంలో జరిగిన మొట్ట మొదటి అభయ కుటీరంలో పూజలు జరిపారు. ఆశ్రమంలో ఉదయం వేద పండితులచే గణపతి హోమం. మహా రుద్ర హోమం. లక్ష్మీనారాయణ హోమం జరిగింది. శ్రీ శ్రీ విద్యా స్వరూపానంద స్వాములవారి దివ్య కమలములచే పూర్ణాహుతి కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి అయింది. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది భక్తులచే 18 అధ్యాయాలు గీతా పారాయణం జరిగింది. శ్రీ విద్యా ప్రకా నందగిరి స్వామివారి అభయ కుటీర మందిరంలో వేద పండితులచే అర్చన. పుష్ప పూజ ,నైవేద్యం, హారతి శ్రీ మలయాళ స్వామి వారి విద్యా ప్రకాశ నందగిరిస్వామి చిత్రపటాలకు పూలమాలవేశారు. అనంతరం శ్రీ సత్య సాయి భజన మండలి వారిచే చిన్మయ మిషన్ వారిచే భజన కార్యక్రమం జరిగింది. స్వామి వారి యొక్క ఆధ్వర్యంలో భక్తులందరికీ కూడా అన్నదానం కార్యక్రమం జరిగింది. న్యూజిలాండ్ దేశీయుల రాక న్యూజిలాండ్ దేశం నుండి మన శ్రీకాళహస్తి శ్రీ శుక బ్రహ్మ ఆశ్రమంనకు భక్తులు వచ్చారు. నోమి జార్జియా, పద్మావతి, తన్మయి, మునీంద్ర లు గణపతి హోమం రుద్ర హోమం. పూర్ణాహుతి హోమంలో పాల్గొనడం జరిగింది. ఆ తర్వాత స్వామివారి చేతుల మీదుగా వారికి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఆంగ్లంలో ముద్రితమైన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారి చేరచితమైన యోగ వాశిష్ఠ గ్రంథాన్ని వారికి అందజేయడం జరిగింది.







## సంక్షేమ హాస్టల్ విద్యార్థులు శ్రీకాళహస్తి కీర్తి ప్రతిష్టలు పెంచాలి...

**– నూతన హాస్టల్ ప్రారంభంలో ఎమ్మెల్యే బొజ్జల**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ బిసి బాలుర హాస్టల్ ను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ. ఎస్సీ. ఎస్టీ హాస్టల్స్ ను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేస్తానని దానికి తగినట్లుగా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. ఈ హాస్టల్ లో చదివే పిల్లలు విద్యావంతులై శ్రీకాళహస్తి కీర్తి ప్రతిష్టలు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు బెడ్ షీట్లు. దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భాను ప్రకాష్ రెడ్డి. బిజెపి నాయకురాలు కండ్రిగ ఉమా. తెలుగుదేశం పార్టీ నాయకులు. బిజెపి నాయకులు. జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుడిమల్లం దేవస్థానంలో అధికారులు పర్యటన

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీ ఆనంద వల్లి సమేత పరశు రామేశ్వర స్వామి ఆలయం గుడిమల్లంలో ఫిబ్రవరి 26 వతేదీ జరుగు శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఆటంకం కలవకుండా పార్కింగ్, బ్యారికేటింగ్, దర్శనం సులువుగా చేసుకొని వచ్చే విధంగా ఆలయంలో రేణిగుంట డిఎస్పీ శ్రీనివాస రావు. ఏర్పేడు ఇన్స్పెక్టర్ జయచంద్ర. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి. దేవస్థానం సిబ్బంది టెంపుల్ ఈవో రామచంద్ర రెడ్డి. చైర్మన్ గిరి నాయుడు తదితరులు పరిశీలించారు. దేవస్థానంలో క్యూలైన్లు ఏర్పాటుపై పలు సూచనలు సలహాలు ఆలయ సిబ్బందికి ఇవ్వడం జరిగింది. శివరాత్రి ఉత్సవాలు ఇటువంటి ఇబ్బందులు కలక్కుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.



## విజయవాడలోనే లేబర్ కార్యాలయం అందుబాటులో ఉండాలి



**తడ, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ కార్మికులకు/ కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సమస్యలు విచారణ విజయవాడ కేంద్రంలో ఉండేవని, ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో విభజించిన కారణంగా నెల్లూరు జిల్లా చాలా మండలాలు తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందని ఇదివరకు చిత్తూరు జిల్లా రాయలసీమ పరిధిలో ఉన్న కారణంగా కార్మిక సమస్యలను తీర్చడానికి తెలంగాణ హైదరాబాదు పరిధిలో చేర్చారు. ఈ విధంగా చేర్చినందువలన ఉమ్మడి నెల్లూరు జిల్లా తీర ప్రాంతీయులు, ప్రస్తుత తిరుపతి జిల్లా వారు తెలంగాణకు వెళ్లవలసి వస్తోంది. కేంద్ర కార్మిక అధికారులు రాష్ట్ర ప్రభుత్వము ఈ విషయాన్ని పరిశీలించి పూర్వపు పద్ధతిలో విజయవాడ లేబర్ ఆఫీసర్ కు అనుసంధానముగా ఉంచాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనికి డిప్యూటీ లేబర్ కమిషన్ హైదరాబాద్ వారు, సర్వీసెస్ విజయవాడ లో అందుబాటులో వుండే విధంగా ప్రయత్నిస్తామని తెలిపినట్లు సిఐటియు నాయకులు కే సాంబశివయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కే లక్ష్మయ్య, సిఐటియు నాయకులు ఉన్నారు.

## అమ్మవారి ఆత్మార్పణ దినం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ భాను

**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో కొలువై వున్న 'శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినం' కార్యక్రమంలో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మరియు ఆలయ అర్చకులు , ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ రాజ శ్యామలా దేవికి
## కలువ పూలు అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయలచెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో శుక్రవారం శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రులు రెండవ రోజున, కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ ఆధ్వర్యంలో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో దేవికి అభిషేకం ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీ రాజశ్యామలా దేవికి కలువ పుష్పాలంకరణ హోమం ఘనంగా నిర్వహించారు. స్త్రీ మూర్తులకు సువాసినీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది అన్నారు.

# రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి రూ. 896 కోట్లు

**– దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘం ఇన్చార్జ్ షణ్ముగం..**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో బీసీ వర్గాలను అన్ని రంగాలలో అనగ తొక్కి అభివృద్ధికి దూరంగా ఉంచిన సందర్భంలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వెనుక ఉన్న వర్గాలకు ఆర్థికచేయుటతో పాటు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామని చెప్పిన చంద్రబాబు గారు చెప్పిన మాట ప్రకారం మొట్టమొదటిసారిగా బీసీ కార్పొరేషన్ ద్వారా 896 కోట్లు నిధులు మంజూరు చేయడానికి స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం తెలిపారు .అదే సందర్భంలో లబ్ధిదారులు అప్లై చేసుకోవడానికి కేవలం ఏడు రోజులులి సమయం మాత్రమే కేటాయించడం కరెక్ట్ కాదని నిర్ణీత సమయాన్ని కనీసం 20రోజులకు పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ముఖ్యంగా యూనిట్ కాస్ట్ లో సబ్సిడీని 50% ఇచ్చి వెనుకబడిన వర్గాలకు 37%నిర్ణయించడాన్ని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని ఏదైతే ఈ బీసీలకు 50% సబ్సిడీ ఇస్తున్నారు అదేవిధంగా వెనుకబడి వర్గాలు కూడా ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం పక్కన తెలంగాణ రాష్ట్రంలో బీసీల కుల గణన (జనాభా లెక్కలు) తీస్తున్నారో అదే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా బీసీల కుల గణన చేపట్టారని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేయడం



జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న బీసీ పార్లమెంటు సభ్యులు తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపడుతున్న సెమినార్ కార్యక్రమాని విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా అన్ని కుల సంఘాల నాయకులు తరలిరావాలని కార్యక్రమంలో రజక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షుడిగా పూతలపట్టు నియోజకవర్గం మోహన్ ప్రధాన కార్యదర్శిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన నవీన్ కుమార్ ను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు రవిరాజు, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సిరిమ వెంకటేష్, జిల్లా మేదర సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంమే పౌరహక్కుల దినోత్సవం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా సమస్యలను అధికారులు నేరుగా తెలుసుకుని సమస్య పరిష్కరించడం కోసమే పౌరహక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని తహసీల్దార్ పద్మావతి అన్నారు. ఓజిలి మండలంలోని రాచపాళెం గ్రామం లోని గిరిజన కాలనీలో పౌరహక్కుల దినోత్సవం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు, రెవెన్యూ, హౌసింగ్, అభివద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతిమనిషి జీవించే హక్కులో భాగంగా పౌరహక్కులు ఏర్పడ్డాయని జీవించడం అంటే గౌరవంగా జీవించడం అని తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలోని సమస్యలు అధికారులు దష్టికి తీసుకెళ్లారు. తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా మాట్లాడుతూ పౌరహక్కులపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.కులవివక్ష, అంటరానితనం, వృద్ధులు, మైనార్టీ, దళిత, వెనుకబడిన, సమాన ఉపాధి హామీ తదితర హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ పద్మావతి, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అర్జున్ రాజు,ఆర్ఐ .విజయ్ కుమార్,హౌసింగ్ ఏఈ భార్గవ్ రావ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కె. సురేష్ చౌదరి, ఓజిలి సెక్టార్ ఐసిడిసి సూపర్వైజర్ సుజన,ఉపాధ్యాయులు, వెలుగు సిసీ మురళి ,ఫీల్డ్ అసిస్టెంట్ లలిత , పోలిసు సిబ్బంది ఎం. చిరంజీవి, వై. రమణయ్య, వీఆర్వో వెంకటేశ్వర్లు రాజు, ప్రజలు పాల్గొన్నారు.

## బహిరంగంగా మద్యం తాగితే కఠిన చర్యలు



ఓజిలి, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కె .స్వప్న హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి, సమస్యలు సృష్టిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీసు యంత్రాంగం ఓజిలి మండల పరిధిలోని పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ సమీపంలో, చుట్టూ పక్క పరిసర ప్రాంతాల్లో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు . పరిసర ప్రాంతాల్లో సిబ్బంది సహకారంతో పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరిచారు. ఇందులో భాగంగా లే–అవుట్లు, శివారు ప్రాంతాల్లో, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు సిబ్బంది తనిఖీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఆయా ప్రదేశాలపై నిఘా ఉంచామని, ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామ ఆమె హెచ్చరించారు.ఈ విషయాన్ని మందుబాబులు గమనించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే ఇతరులకు ఇబ్బంది కలుగుతుందని.మతుల్లో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశముందంటూ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమేష్ బాబు, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్య రక్ష



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మనం పనికిరాదని పడేసే చెత్త చెదారం వారి చేతులతో ఎత్తి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి నివాస గృహాల నుండి వీధుల వరకు ఎల్లప్పుడు మనం ఆరోగ్యంగా ఆరోగ్యంగా ఉండేటందుకు వారు చెత్తను ఏరివేసి పరిసరాలను శుభ్రంగా ఉంచి వారు చేస్తున్న వృత్తి కి సలాం చేయుట తప్పదని ఎస్సై మల్లికార్జున కొనియాడారు. ప్రమాదం అని తెలిసిన ఈ పనిని వారు ఎన్నుకొని ఈ వృత్తి దేవుడిచ్చిన వరమని భావించి వారు చేస్తున్న ఈ వృత్తి ప్రత్యేకమైనది వెలకట్టలేని విలు వైనది ఏ ఇతర వృత్తులతో వీళ్ళని పోల్చడం సబబు కాదన్నారు. సమాజ శ్రేయస్సు ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా వృత్తినే దైవంగా భావించి వారు అపరిశుభ్ర ప్రాంతాలను శుభ్రపరిచే క్రమంలో తమ శరీరాలను అపరిశుద్ధ మురుగు నీటి గుంటల్లో దిగుతూ శుభ్రపరుస్తూ వారు చేసే పని నిజంగా అన్ని సేవల్లో అత్యుత్తమమైన మొదటి సేవ అనక తప్పదని తెలిపారు. ఏది ఏమైనావిలువలతో వృత్తిని నిర్వహిస్తూ సమాజానికి కీలకంగా ఉపయోగపడే పారిశుద్ధ కార్మికులను సన్మానించి వారి సేవలు ఎంత విలువైనవో సమాజం గుర్తు పెట్టుకోవాలని సందేశం ఇస్తూ ఎస్సై మల్లికార్జున చేసిన కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ ప్రజలందరూ ఆయనకు సలాం అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పోలీస్ సిబ్బంది మండల ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన బహిరంగ సభను విజయవంతం చేయండి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చదల గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన నాయకులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శుక్రవారం రోజున మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనంలోకి జనసేన పార్టీ అనే నినాదంతో సోమల పట్టణంలోని జెడ్పిహైస్కూల్ గ్రౌండ్ నందు ఫిబ్రవరి రెండు ఆదివారం రోజున భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సభకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగేంద్రబాబు రాష్ట్ర టిడుకో చైర్మన్ అజయ్ కుమార్ తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ రావడం జరుగుతుందన్నారు వారందరూ కలిసి తిరుపతి నుండి చిత్తూరు పలమనేరు పుంగనూరు మీదుగా భారీ కాన్వాయ్ తో సోమలాకు రావడం జరుగుతుందని ఆయన తెలిపారు బహిరంగ సభ నందు పార్టీ బలోపేతం కోసం నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ఈ సభ నిర్వహిస్తున్నామన్నారు కావున పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పార్టీ అనుబంధ సంఘం నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయంతం చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్ విరుపాక్షి నరేందర్ రెడ్డి నారాయణరెడ్డి పగడాల రమణ చిన్నా రాయల్ నరేష్ రాయల్ హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుమిత్ర ఫౌండేషన్ వారు శుక్రవారం స్టడీ మెటీరియల్ వితరణ చేశారు. ఈ సందర్భంగా గురుమిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఇక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య మాట్లాడుతూ... గురు మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెంచయ్య పదవ తరగతి పిల్లలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ అందించిన పదవ తరగతి మెటీరియల్ విద్యార్థులకు చాలా చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మస్తాన్ రావు, రమాదేవి, భాస్కరయ్య, శ్రీకర్, మునీశ్వర్ రెడ్డి, జయసింహా, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా పదవ తరగతి విద్యార్థులు గురుమిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్. విజయ్ కుమారి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై అవగాహన



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం లాస్ట్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్ (ఎల్ హెచ్ ఎంఎస్) యాప్ పై సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో పోలీసులకు అవగాహన కల్పించారు. ఎల్ హెచ్ ఎంఎస్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవడం వలన కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించాలని సీఐ తిమ్మయ్య కోరారు. ఈ యాప్ ఉంటే ఊళ్లకు వెళ్లినపుడు దొంగతనాలు జరగకుండా చూడవచ్చన్నారు. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఎస్ ఐ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమిటీ హాలు భూమి పూజ

**కేవిబి పురం, మేజర్‌న్యూస్:** రూ.30 లక్షలతొ మండలంలో అంబేద్కర్ కమిటీ హాలు నిర్మాణం భూమి పూజను ప్రారంభించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భారీగ తరలి వచ్చిన నాయకులు, అధికారులు ప్రజా ప్రతినిధులు దళిత నేతలు పాల్గొన్నారు మండలంలో అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## 30 లక్షలతో రోడ్డు వేయుటకు భూమి పూజ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండలంలోని నేతి గుంటపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న అరంట్లపల్లి రోడ్డు గుంతలమయం కావడంతో స్థానిక నాయకులు కోలాట రమణ గుర్రప్ప పులి వెంకటరమణ నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్ల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడంతో ఆయన ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టడానికి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం రోజున మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించారు ఈ రోడ్డు ఈడిగపల్లి నుండి అరంట్ల పల్లి వరకు సుమారు మూడు కిలోమీటర్లు వేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం రోడ్డు వేయుటకు భూమి పూజ చేశామన్నారు గత ప్రభుత్వంలో గ్రామాల్లో రోడ్లు వేయకపోవడం వల్ల అన్ని రోడ్లు గుంతలమయం కావడం ప్రజలు రాకపోకులకు ఇబ్బందిగా ఉండేది అన్నారు కానీ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో అవసరమున్న చోటల్లా రోడ్లు వేయడం జరుగుతున్నదన్నారు ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న ఈ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో పంచాయతీలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు సతీష్ కృష్ణమూర్తి నాయుడు విజయ్ కుమార్ హరి శంకర రామాంజులు కిరణ్ వసంతరావు రాణి బాబు నరేష్ వెంకటరమణ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**గుడిపాల మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో శ్రీరంగ పల్లె ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఘనంగా సత్కరించారు. శుక్రవారం శ్రీరంగంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి గురజాల పాల్గొన్నారు. ఎంతో ఆప్యాయంగా ప్రతి కార్యకర్తను పలకరించారు. సన్మాన కార్యక్రమంలో దంపతులిద్దరని దుస్సాలవతో సత్కరించారు. అనంతరం భార కేకు కట్ చేసి ఉపాధ్యాయులకు, పార్టీ కార్యకర్తలకు పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ వృత్తి దైవంగా భావించి 37 సంవత్సరాలు అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయురాలు అభినందనలు తెలిపారు. ఆమె అనుభవంలో ఎంతోమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కల్పించడానికి కృషి చేశారు. క్రమశిక్షణను ద్వారా విద్యార్థులకు మంచి జీవిత అవకాశాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమానికి గుడిపాల మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రతాప్ నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓడిపోతామనే భయంతోనే భూమన క్యాంపు రాజకీయాలు

**-అరాచకాల గురించి వైసిపి మాట్లాడటం హాస్యాస్పదం**
**-నగర కార్పొరేషన్ కార్పొరేటర్ ఆర్.సి మునికృష్ణ**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తమ అభ్యర్థి ఓడిపోతాడనే భయంతోనే..వైసిపి కార్పొరేటర్ లను పాండిచ్చేరి తీసుకెళ్లి తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి క్యాంపు రాజకీయాలు చేస్తున్నాడని టిడిపి సీనియర్ నేత,నగర కార్పొరేషన్ కార్పొరేటర్ ఆర్.సి మునికృష్ణ ఆరోపించారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిన్నటి రోజున మాజీ ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించి కూటమి నేతలు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని,కావున తమ కార్పొరేటర్లను కాపాడుకోవడానికి ఎక్కడో ఉంచాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో కరుణాకర్ రెడ్డి తిరుపతిలో చేసినన్ని అరాచకాలు భారతదేశంలో ఎక్కడా జరగలేదన్నారు.ఈయన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి చేసిన అరాచకాల కారణంగా ఎందరో అధికారులు బలైన విషయం తిరుపతి ప్రజలందరికీ తెలుసన్నారు. కొడుకును డిప్యూటీ మేయర్‌గా ఎలా గెలిపించుకున్నావో కూడా నగర ప్రజలు ఇంకా మరచిపోలేదన్నారు. గతంలో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో ఇతర ప్రాంతాల నుండి దొంగ ఓటర్లను తీసుకు వచ్చి ఏ విధంగా గెలిచారో మీ మనస్సాక్షికే తెలుసన్నారు.టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో ఇతర పార్టీ అభ్యర్థులను ఎన్నిక జరుగుతున్న పోలింగ్ కేంద్రం వద్ద లేకుండా అక్రమంగా పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి ఎలా గెలిచారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా అర్హత లేని వాళ్లను సైతం దొంగ ఓటర్ కార్డులు సృష్టించి,వారి ద్వారా ఓట్లు వేయించుకున్న ఘనత నీదే భూమనా అంటూ ఛీత్కరించారు.అరాచకాల గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు ఎక్కడిదని ప్రశ్నించారు.మీరు తిరుపతి నగర ప్రజలకు నిజంగా మంచి చేసుంటే..జరగబోయే డిప్యూటీ మేయర్ ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కోవాలి.అంతేకానీ పిరికివాడిలా కార్పొరేటర్లను ఎక్కడో దాచి పెట్టి ఎన్నిక సమయానికి తీసుకురావడం సిగ్గుచేటన్నారు.కౌన్సిల్ ఏర్పడినప్పటి నుంచి కార్పొరేటర్లను కానీ,మేయర్ ను కానీ ఏనాడైనా గౌరవించావా? ఉత్సవ విగ్రహాల్లాగా వాళ్లను ఉంచి,పెత్తనం మొత్తం నువ్వు నీ కుమారుడే చలాయించారని మండిపడ్డారు. ఇప్పటివరకు నువ్వు చేసిన నీచ రాజకీయాలు చాలు. ప్రజలను ప్రశాంతంగా ఉంచాలని భూమన కరుణాకర్ రెడ్డికి ఆర్సి. మునికృష్ణ హితవు పలికారు. సమావేశంలో టిడిపి నాయకులు సుబ్బు యాదవ్,సుధాకర్ రెడ్డి,శ్రీధర్, జగన్నాథం,నాగ ప్రతాప్, ముని తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి టిడిపికి నిరంతరం రుణపడి ఉంటామని రాష్ట్ర ఈడిగ సంఘ సభ్యులు లేబాకుల తంబయ్య మండల ఈడిగ సంఘ అధ్యక్షులు వేలాయుధం అన్నారు. శుక్రవారం కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఈడిగ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఈడిగ కులస్తులకు మద్యం షాపుల్లో పది శాతం ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. బీసీ లు ఎల్లప్పుడూ టిడిపి వైపే ఉంటారని పేర్కొన్నారు. బీసీలకు పెద్దపీట వేసింది ఎన్‌టి రామారావు అని ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. బీసీలందరూ టిడిపికి రుణపడి ఉంటామని మరొకసారి తెలియజేశారు. జీడి నెల్లూరు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జీడి నెల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, టిడిపి నాయకులు సంధాని రాంబాబు రెడ్డి ఈటికి సంఘ ఉపాధ్యక్షులు రుక్కు బాబు సభ్యులు ఎం రాజగోపాల్, నటరాజ్, రమేష్, నారాయణస్వామి రాణి, జయరాం మురగేసం మల్లికా మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# మా స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి మీ అనుమతి దేనికి?

**- బాధితుడు యోగానంద్ సూటి ప్రశ్న**



**తిరుపతి ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** పక్క రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కలిగిన తమ స్థలంలో తాము ఇల్లు కట్టుకోవడానికి మీరు అనుమతి ఇవ్వడమేంటని శ్రీకాళహస్తికి చెందిన యోగానంద్ అక్కడి అంతరాత్మ, ప్రజాశక్తి విలేకరులను సూటిగా ప్రశ్నించారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తన తల్లి సంజీవమ్మ, సోదరుడు పూర్ణేష్ లతో కలిసి ఆయన మాట్లాడారు.శ్రీకాళహస్తి ఆలయ సన్నిధి వీధిలోని నాల్గవ గేట్ సమీపంలో తమకు సొంత ఇల్లు ఉందన్నారు. అది పాత బడి కూలిపోవడానికి సిద్ధంగా ఉండడంతో దానిని కూల్చివేసి కొత్తగా గృహ నిర్మాణం చేపట్టామన్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక పత్రికా విలేకరులు తమ ఇంటికి వచ్చి 50,000 ఇస్తేనే నిర్మాణం చేయడానికి ఒప్పుకుంటామని, లేనిపక్షంలో ఇల్లు కట్టనీయమని గతవారంగా బ్లాక్ మెయిల్ చేశారన్నారు.ఆఖరికి నిన్నటి రోజు గురువారం నిర్మాణం చేస్తున్న ఇంటి వద్దకు వచ్చి,డబ్బు ఇవ్వని పక్షంలో రేపు ఉదయం పేపర్ లో మీరు ఇల్లు అక్రమంగా నిర్మిస్తున్నారని వార్త రాస్తామని బెదిరించారని వాపోయారు. అన్నట్టుగానే ఈరోజు అంతరాత్మ,ప్రజా శక్తి పత్రికల్లో తాము అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టామని వార్త రాశారని మీడియాకు ఆ వార్త క్లిప్పింగ్ చూపించారు.తాము అక్రమంగా కాలువను పూడ్చివేసి ఇంటి నిర్మాణం చేపడితే..మున్సిపాలిటీ అధికారులు చూస్తూ ఊరుకుంటారా అని ప్రశ్నించారు.తాము మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకే ఇంటి నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా వంద శాతం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ఉన్నాయి కాబట్టే..తమ జోలికి ఎవరూ రాలేదన్నారు.కావున స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి తమకు వారి నుంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలని, అదేవిధంగా ఇలాంటి బ్లాక్ మెయిల్‌కు దిగేవారి ఆగడాలను నిరోధించాలని యోగానంద్ విజ్ఞప్తి చేశారు.

## ముదిగోళం అంగన్వాడీ కేంద్రం, సచివాలయాన్ని తనిఖీ చేసిన జడ్పి సీఈఓ

**ఐరాల మేజర్‌న్యూస్:** ఐరాల మండలం పరిధిలోని ముదిగోళం సచివాలయం ను, అంగన్వాడి కేంద్రం ను శుక్రవారం ఉదయం చిత్తూరు జిల్లా పరిషత్ సి ఈవో రవికుమార్ నాయుడు శుక్రవారం ఉదయం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరు పరిశీలించి ప్రభుత్వ పని వేళల యందు ప్రజలకు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారుకు లబ్ది పొందే విధంగా చూడాలని ఆదేశించారు అదేవిదంగా అంగన్ వాడి కేంద్రాన్ని. గర్భిణులకు , 3 సంవత్సరాలు లోపు పిల్లలకు అందిస్తున్న పౌష్టికా ఆహార రిజిస్ట్రార్లను తనిఖీ చేసి సంతృపి వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం అభివృద్ధి అధికారిణి ధనలక్ష్మి పంచాయతీ కార్యదర్శి మధు అంగణవాడి కార్యకర్త. నీరాజాక్షి, సచివాలయం సిబ్బంది పాల్గొనినారు.



# రథసప్తమికి ఘనంగా ఏర్పాట్లు

**పటిష్ట భద్రతా చర్యలు**
**టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు**
**ఫిబ్రవరి 3 నుండి 5వ తేది వరకు ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ నిలిపివేత**



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 4వ తేది రథసప్తమి సందర్భంగా తిరుమలలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. రథ సప్తమి రోజున 2 - 3 లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో చైర్మన్ అధ్యక్షతన శుక్రవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. నిర్వహించిన సమావేశంలో రథ సప్తమి ఏర్పాట్ల గురించి ఛైర్మన్ వివరించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు...** పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు. అష్టదళ పాద పద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు.ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాల రద్దు. తిరుపతిలో ఫిబ్రవరి 3 - 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ రద్దు.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 3న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని విజ్ఞప్తి.

**విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ...** 1250 మంది పోలీసులు, 1,000 విజిలెన్స్ సిబ్బందితో భద్రతా సేవలు. ఆక్టోపస్, ఏపీఎస్పీ, అగ్నిమాపక దళం, ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు. గ్యాలరీలలోకి వచ్చే భక్తుల కొరకు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలతో పాటు అత్యవసర మార్గాలు (ఎమర్జెన్సీ గేట్లు) ఏర్పాటు.టీటీడీ నిఘా, భద్రతా విభాగం అధికారులు పోలీసులతో సమన్వయం చేసుకుని మెరుగైన భద్రతా ఏర్పాట్లు. భక్తుల సౌకర్యార్థం చక్రస్నానానికి పుష్కరిణీలో ఎన్.డి.ఆర్.ఎఫ్, గజ ఈతగాళ్ల ఏర్పాటు.

**సీనియర్ అధికారులతో పర్యవేక్షణ.....**

మాడవీధులలో భక్తులకు అందుతున్న సౌకర్యాల పరిశీలనకు సీనియర్ అధికారులతో నిరంతర పర్యవేక్షణ. అన్నప్రసాదాలు ఉదయం నుండి రాత్రి వరకు గ్యాలరీలలో వాహనాలను తిలకించడానికి వేచి ఉండే భక్తులకు నిరంతరంగా తాగునీరు, మజ్జిగ, సాంబారు అన్నం, పెరుగు అన్నం, పులిహోర, పొంగలి వంటి అన్న ప్రసాదాలు పంపిణీ.తాత్కాలిక షెడ్లు భక్తులు చలికి, ఎండకు ఇబ్బంది లేకుండా మాడ వీధుల్లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు. లడ్డూల నిల్వ భక్తులకు అవసరమైన 8 లక్షల లడ్డూల తయారీ. (ఇందులో అందుబాటులో 4 లక్షల లడ్డూలు, అదనంగా మరో 4 లక్షల లడ్డూల బఫర్ స్టాక్.విద్యుత్ అలంకరణలు తిరుమలలో ఆకట్టుకునేలా విద్యుత్ అలంకరణలు. భక్తులు శ్రీవారి వాహన సేవలను తిలకించేలా భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు. పుష్పాలంకరణలు తిరుమాడ వీధులను వివిధ రకాల ఫలపుష్పాలతో, పచ్చని తోరణాలు, పందిళ్లు, అరటి చెట్లతో అందంగా అలంకరణ. ఎస్వీబీసీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు రథసప్తమి వేడుకను తిలకించేందుకు వీలుగా హెచ్‌డీ క్వాలిటీతో ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం. సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీవారి వాహనసేవల ఎదుట ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు. శ్రీవారి సేవకులు గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు ఎప్పటికప్పుడు అన్న ప్రసాదం, మజ్జిగ, తాగునీరు అందించడానికి వీలుగా దాదాపు 2500 మంది శ్రీవారి సేవకుల సేవలు వినియోగం.వైద్య సేవలు భక్తులకు అత్యవసర సేవలందించడానికి వీలుగా అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్సు వాహనాలు ఏర్పాటు. ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, భాను ప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మి, ఆనంద్ సాయి, శాంతా రామ్, నన్నపనేని సదాశివరావు, నరేష్, నర్సీ రెడ్డి, రంగశ్రీ, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మణికంఠ చందోలు, సీఈ సత్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. రోజూ ఎంతమంది వస్తున్నారు? ఎన్ని టోకెన్లు ఇస్తున్నారు? ఆహార పదార్థాలు సకాలంలో వస్తున్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయం సిబ్బంది ప్రతి నిత్యం అన్న క్యాంటీన్లు పరిశీలించి ప్రజలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ఆ సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏవైనా అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు.





## మహా కుంభమేళలో సేవలందిస్తున్న
# టీటీడీ ఉద్యోగులకు ధన్యవాదాలు : టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:**



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ రాజ్ వద్ద జనవరి 23 నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మహా కుంభమేళలో టీటీడీ తరుపున శ్రీవారి నమూనా ఆలయంలో భక్తులకు విశేష సేవలు అందిస్తున్న టీటీడీ అర్చకులు, అధికారులు, సిబ్బందికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పాలకమండలి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ బోర్డు మీటింగ్ అనంతరం శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ మహా కుంభమేళలో దాదాపు 250 మందికి పైగా టీటీడీ ఉద్యోగులు సేవలు అందిస్తున్నారని తెలిపారు.రోజుకు సరాసరి పది వేలకు పైగా శ్రీవారి నమూనా ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారన్నారు. తిరుమల తరహాలో శ్రీవారి కైంకర్యాలను, ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారని, ప్రయాగ రాజ్‌లో భక్తుల నుంచి ప్రశంసలు వచ్చాయని తెలిపారు.

# తహసీల్దార్ కుప్పయ్య సేవలు ఎనలేనివి :కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రెవెన్యూ శాఖకు తహశీల్దార్ కుప్పయ్య సేవలు ఎనలేనివని, వారికి విధులు పట్ల ఉన్న అంకిత భావం చాలా గొప్పదని, సౌమ్యులు అని వారి సేవలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పలువురు కొనియాడారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కుప్పయ్య తహశీల్దార్ పదవీ విరమణ వీడ్కోలు సభ నిర్వహించగా జిల్లా కలెక్టర్, జెసి శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు కలెక్టరేట్ సిబ్బంది హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగమే దైవంగా పనిచేశారని, తహశీల్దార్ కుప్పయ్య సేవలు ఎనలేనివని, వారికి విధుల పట్ల ఉన్న అంకిత భావం చాలా గొప్పదని, సౌమ్యులు అని వారి సేవలను కొనియాడుతూ వారి శేష జీవితం చాలా ప్రశాంతంగా ఆయు ఆరోగ్యాలతో వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. జెసి మాట్లాడుతూ వారు రెవెన్యూ శాఖలో ప్రోటోకాల్ విభాగం విధులను సమర్థవంతంగా నిర్వహించారని, నమ్మకంగా విధులు నిర్వర్తించారని, వారి సేవలు రెవెన్యూ శాఖకు ఎంతగానో విలువైనవి అని, ఇతరులు వారి పని తీరును ఆదర్శవంతంగా తీసుకోవాలని వారు తెలిపారు. డిఆర్ఓ మాట్లాడుతూ కుప్పయ్య తనకు ఏ విధులు అప్పగించినా బాధ్యతతో, చిత్త శుద్ధితో నిర్వర్తిస్తారని వారి సేవలను కొనియాడారు.



రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, శ్రేయోభిలాషులు మాట్లాడుతూ వారి శేషజీవితం ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ వీడ్కోలు గ్రహీత కుప్పయ్య మాట్లాడుతూ తాను కండక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించానని, అనంతరం టైపిస్ట్‌గా రెవెన్యూ శాఖలో విధులు నిర్వర్తించి అంచెలంచెలుగా 40సం.ల సర్వీసు పూర్తి చేసుకుని నేడు తహసీల్దార్ స్థాయిలో అందరి సహకారంతో, ఆశీస్సులతో మనః సంతృప్తిగా పదవీ విరమణ చేయుచున్నానని, తన ఉద్యోగ ప్రస్థానంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టర్, జెసి, డిఆర్ఓ, తహశీల్దార్లు, పలువురు అధికారులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు కుప్పయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ తిరుపతి రామ్మోహన్, ఎస్డిసి లు దేవేంద్ర రెడ్డి, రోజ్ మాండ్, సుధారాణి కలెక్టరేట్ ఎ.ఓ భారతి, కలెక్టరేట్ సిబ్బంది, పలువురు తహశీల్దార్లు, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# శుఖ బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్న అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శ్రీ శుక ఆశ్రమం 75వ వార్షికోత్సవం సందర్భంగా పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపా నందగిరి స్వామి ఆశీస్సులను శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ మూర్తి, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీలో శ్రీకాళహస్తి పట్టణం మైనారిటీ నాయకులు షేక్ ఉమ్మర్ ఫరూక్, షేక్ అన్సర్, షేక్ కరీముల్లా, తొట్టంబేడు మండలం నాయకులు పోలి గురునాథం, షేక్ జూమ్లేష కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి జరగాలన్న ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా కాంగ్రెస్ పార్టీ రావడం ఎంతో ముఖ్యమని అదే విధంగా పేద ప్రజల జీవన స్థితిగతులు మారాలన్న అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమని తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చుడానికి తమ వంతు కష్టపడతామని కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామని కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకువచ్చే వరకు ప్రతి ఒక్కరం సైనికుల పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, ఆంటోనీ, చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుడికి సాయంగా... కన్నన్

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని నందమూరి తారక రామారావు క్రీడా సముదాయ



ప్రాంగణం నందు ఒక గుంత ప్రాంతంలో వయోవృద్ధుడిని స్థానికులు గుర్తించారు. వృద్ధుడి వివరాలు ఆరా తీయగా తమిళనాడు రాష్ట్రం ధర్మపురి ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే సమాచారాన్ని కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ కు చేరవేశారు. సమాచారాన్ని అందుకున్న ఆయన వెంటనే నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణానికి చేరుకుని వయోవృద్ధుని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని, భోజనం పెట్టి, తన స్వగ్రామం చేరుకోవడానికి వృద్ధుని బస్సు ఎక్కించి, ప్రయాణపు ఖర్చులను సైతం వారే భరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణన్, దళిత నాయకులు నాగరాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కూరగాయలతో అలంకరణ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారిని కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్సిడీ లోన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న బిసి, ఈబీసీ, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు, కార్పొరేషన్ సంబంధించి సబ్సిడీ లోన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని ఏడో తేదీ సాయంకాలం 5 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని ఎంపీడీవో చంద్రమౌళి ఒక ప్రకటన తెలిపారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో కార్యాలయం సంప్రదించాలన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఘన సన్మానించిన అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ ఆర్ఎం నాయుడు. డ్రైవర్ జి రఘు ఇరువురు శుక్రవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఇరువురిని శేష వస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవారు చిత్రపటం అందజేశారు. అనంతరం పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫారం పంపిణీ



**పలమనేరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 113 మంది పారిశుద్ధ్య కార్మికులకు చెప్పులు, సోపులు, ఆయిల్ యూనిఫారం, టవల్ లను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి చేతుల మీదుగా కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, రవి రెడ్డి, సుబ్రహ్మణ్యం, స్నేహప్రియ, ఇందిరా, కౌన్సిలర్లు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాలిగోపురం భూమి పూజ : పాల్గొన్న ఎమ్మెల్యే అమర్

- ఎమ్మెల్యేకి ఆలయ మర్యాదలతో సత్కరించిన నిర్వాహకులు
- ఆలయ భూములను కాపాడాలన్న ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ గాలిగోపుర భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో ఎండోమెంట్ అధికారులు మరియు అర్చకులు ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే స్థానిక నేతలతో కలిసి పాల్గొన్నారు. ఆలయ భూములను పరిరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని దేవాదాయ శాఖ అధికారులు దేవుని భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ఆయన్ను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఎండోమెంట్ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్వి బాలాజీ, ఆర్ బి సి కుట్టి, గిరి, మురళీకృష్ణ, బ్రహ్మయ్య, ఈశ్వర్, కిషోర్, నాగరాజ్, బిఆర్ సి కుమార్, దీపికా కృష్ణమూర్తి,సుధాకర్, లోకేష్, అమర్నాథరెడ్డి, భాస్కర్ యాదవ్, మంజునాథ్,విజయ్, సుదర్శన్ బాలాజీ,బాబు,బాలన్న, ఫ్రూట్ మురళి,డాక్టర్ జనార్దన్, జగ్గా,లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జీవమున్న భగవంతుడే ఉపాధ్యాయులు



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** జీవం ఉన్న నిలువెత్తు భగవంతుడే ఉపాధ్యాయుడు మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార మనోజ్ కుమార్లు పేర్కొన్నారు. శుక్రవారం కార్వేటి నగరం మండలం ఆర్ కె వి వి పేట పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దేవయ్య, షఫీ ఉపాధ్యాయుల పదవీవిరమణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి అధ్యక్షతన జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎప్పుడో సంవత్సరంలో ఒకటి రెండు సినిమాలలో కనపడే నాయకులు కాకుండా రోజూ మీకోసం మీ ఉన్నతి కోసం కృషి చేసే ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను నిజమైన హీరోలుగా రోల్ మోడల్‌గా ఆధర్శంగా తీసుకోవాలన్నారు. ఎం. ఈ. ఓ లు విజయ్ కుమార్ , మనోజ్ కుమార్, మరియు హెచ్. ఎంలు అరుణ కుమారి, కేశవులు పదవీ విరమణ పొందిన సోషల్ ఉపాధ్యాయులు దేవయ్య, హిందీ ఉపాధ్యాయులు షఫీ చేసిన విద్యా సేవలను కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ సుజాత, సభ్యులు సన్మాన గ్రహీతలకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు వెంకటేష్, గుర్రప్ప, సులోచన, సెల్వం, శ్రీధర్, అరుణకుమారి, సి. ఆర్పీ లు మీనాకుమారి, కార్తవరాయ, ఎం. ఆర్. సీ రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ ధర్నా జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆఫీసులో శ్రీకాళహస్తి పట్టణం. శ్రీకాళహస్తి మండలం. తొట్టంబేడు మండలాలు సిపిఐ నాయకులు. శాఖ సభ్యులు సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 10వ తేదీ సిపిఐ ధర్నాను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురువయ్య. పట్టణ కార్యదర్శి రోడ్డ గోపిలు మాట్లాడుతూ ప్రతి వార్డు ప్రతిపల్లె తిరిగి నిరుపేదలను గుర్తించి ఇంటి కొరకు ఇంటి స్థలం కొరకు అర్జీలు రాసి తాహసిల్దార్ కార్యాలయానికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశానికి రూరల్ మండల కార్యదర్శి మించల శివకుమార్. తొట్టంబేడు మండల సెక్రెటరీ శ్రీనివాసులు. ఏఐటీయూసీ అధ్యక్షులు ఆర్కాట్ మురళి. తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

- ఎంపీడీవో సురేంద్రనాథ్

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** కార్పొరేషన్లు ద్వారా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తొట్టంబేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. సురేంద్రనాథ్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సబ్సిడీ రుణాల కోసం సంబంధిత సచివాలయాల్లో ఈ నెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. వెనుకబడిన తరగతులు (బీసీ), బ్రాహ్మణ, కమ్మ, కాపు, వైశ్య, బలిజ, తెలగ, ఈబీసీలు ఈ రుణాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని సురేంద్రనాథ్ పేర్కొన్నారు. తొట్టంబేడు మండల పరిధిలో మొత్తం 34 యూనిట్లు ఉన్నాయన్నారు. ఇందులో కెనరా బ్యాంకు (పెద్దకన్నలి)కి 10. తొట్టంబేడు సప్తగిరి గ్రామీణ బ్యాంకుకు 17. తొట్టంబేడు పరిధిలోని యూనియన్ బ్యాంకుకు 7 యూనిట్లు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు.

# జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా పునబాకం వాలముని



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా పునబాకం వాల ముని నియమితులయ్యారు. రెండు సంవత్సరాలపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర ఆదేశాలు జారీ చేశారు. తనకు ఈ పదవి రావడానికి కారణమైన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, టీడీపీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మలకు ఈ సందర్భంగా పునబాకం వాలముని కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## పశువుల సంతను సందర్శించిన విజిలెన్స్ అధికారులు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని కేటల్ ఫారం వద్ద



ఉన్న పశువుల సంతను చిత్తూరు జిల్లా వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులైన ఇందుమతి, టీమ్ సభ్యులతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వి. సంజీవ కుమార్, కార్యదర్శి జ్ఞానాంబ, లోకేష్ కుమార్, వారి వెంట వెళ్లి జరుగుతున్న పశువుల సంతను సందర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఎస్ ఆర్ పురం మండలం పశు ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతి గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తామని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని తయ్యూర్ ,మెదవాడ గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా438 పశువులకు పిడుదుల మందు పిచికారి చేయడం జరిగింది ,మరియు 247 పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు, గొర్రెలు మేకలకు 279 నట్టల నివారణ మందులు తాగించడం తెలిపారు. అనంతరం గర్భకోస వ్యాధులకు సంబంధించి చికిత్సలు నిర్వహించడం జరిగింది. శాస్త్రీయ యాజమాన్యంపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రీవిద్య, వెటర్నరీ అసిస్టెంట్లు, పశు వైద్య సిబ్బందులు, పెద్ద సంఖ్యలో పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖ పీడీగా వసంత బాయి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పీడీగా ఎస్.వసంత బాయి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు అనంతరం జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

### ఈఈ వి.చంద్రశేఖర్ రావ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పరిధిలోని 132 కె.వి రేణిగుంట నుండి తిరుపతి లో లైను కాండెక్టర్ మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగును అనగా తేదీ 01.02.2025 శనివారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహనం 01.00 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును అని ఆపరేషన్ టౌన్ డివిజన్ ఏపి.ఎస్పీ. డి.సీయాల్ విద్యుత్ ఈ.ఈ. విన్నకోటిచంద్ర శేఖర్ రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు శ్రీనివాసంపురం, సాయి నగర్, కేశవయిన గుంట, టెలిఫోన్ కాలని, మార్కెట్‌యార్డు తదితర పరిసర ప్రాంతాల వినియోగ దారులు సహకరించవలసినదిగా కోరడమైనది అని ఆయన తెలిపారు.

## వీధి బాలలను రక్షించాలి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని వీధి బాలలను రక్షించాలని గ్రేట్ విజన్ సొసైటీ అధ్యక్షుడు జీ.వి.ఎస్.బాబు అన్నారు. ఆయన వీధి బాలల దినోత్సవం సందర్భంగా గ్రామాల్లోని వీధి బాలలను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో వీధి బాలలకు కనీస సౌకర్యాలు లేక రౌడీలు, దొంగలుగా మారుతున్నారని అన్నారు. పేదరికం, కుటుంబ సమస్యలు, విద్యకు ప్రాధాన్యత లేకపోవడం, వలసలు కారణంగా వీధి బాలలలు తమ జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. వీధి బాలలకు పునరావాస కేంద్రాలను సృష్టించడం, శాశ్వత ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ కల్పించి, కౌన్సెలింగ్ సేవలను అందించాలన్నారు. వీధి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు కోసం పనిచేయడానికి తమ సిద్ధంగా ఉన్నామని అన్నారు. చిత్తూరు జిల్లాను వీధి బాలల రహిత జిల్లాగా ప్రభుత్వం గుర్తించాలని తెలిపారు. తల్లిదండ్రులను కూడా వీధి బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని కోరారు.

## వైయస్సార్సీపీ ఆర్టీఐ నియోజకవర్గ అధ్యక్షుడుగా బి.బాలాజీ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఆర్టీఐ నియోజకవర్గ అధ్యక్షులుగా బి.బాలాజీని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. రొంపిచెర్ల మండలం లోని చిచ్చిలివారి పల్లి గ్రామపంచాయతీ, గురికివారిపల్లికి చెందిన బి.బాలాజీ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేసేవారు. దీంతో ఆర్టీఐ నియోజకవర్గ అధ్యక్షుడుగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఆర్టీఐ విభాగానికి నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించి నందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా సమస్యలు తీర్చడానికే తెలుగుదేశం పార్టీ కార్యాలయం

**ఎన్టీఆర్ నగర్‌లో ప్రజా సమస్యలను త్వరితగతిన తీర్చడానికి ఈ కార్యాలయం పనిచేస్తుంది**

**ఎమ్మెల్యే కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకి పూర్ణకుంభ స్వాగతం పలికిన కూటమి నాయకులు ప్రజలు**

**పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:**

చంద్రగిరి మండలం పరిధిలోని తొండవాడ పి.యం.ఎ.వై, ఎన్టీఆర్ నగర్‌లో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు, కార్యకర్తలు.నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొండవాడ పి.యం.ఎ.వై,ఎన్టీఆర్ నగర్ లోనీ ప్రజా సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా... త్వరితగతిన తీర్చడానికి ఈ కార్యాలయం లోని సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీలకు అతీతంగా ప్రజలు వచ్చి అర్జీ రూపంలో తమ సమస్యను పార్టీ కార్యాలయంలో ఇస్తే ఆ సమస్యను సిబ్బంది నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అర్జీలను సంబంధించిన శాఖ అధికారులకు పంపించి సమస్యను పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:**

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గృహాల వద్ద, వాణిజ్య సముదాయాల్లోను ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కమిషనర్ మౌర్య పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 33 వ వార్డు స్కావెంజర్స్ కాలని, రైల్వే కాలని, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి శుక్రవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లోని గృహాలకు, వాణిజ్య సముదాయాలకు ప్రతి రోజు వాహనాలు వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తమ సిబ్బందికి అందించాలని అన్నారు. దుకాణాల వద్ద చేత బుట్టలను పరిశీలించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్కరు చెత్త బుట్టలు వాడాలని అన్నారు. మురుగు కాలువలు మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్కావెంజర్స్ కాలని వాసులకు కావాల్సిన అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.రాజు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

